క్లుప్తంగా

వ్యవసాయశాఖ సిబ్బందికి శిక్షణ

బోనకల్: మండలంలోని రైతువేదిక కార్యాలయంలో శుక్రవారం 'రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు'కార్యక్రమంపై వ్యవసాయ శాఖ సంచాలకుడు బి.గోపి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వ్యవసాయశాఖ సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. రైతులకు వ్యవసాయ యాజమాన్య పద్ధతులు, సాంకేతిక సలహాలు, మెలకువలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జిల్లా మాస్టర్ ట్రైనర్, మధిర ఏడీఏ స్వర్ణ విజయచంద్ర, మండల వ్యవసాయ అధికారులు వినయ్ కుమార్, ఎస్.మానస, కె.సాయి దీక్షిత్, వేణు, బి.సాయి శివ, ఏఈఓలు పాల్గొన్నారు.

విద్యుత్ ఆదా చేసుకోవాలి

ఏన్కూరు: వినియోగదారులు విద్యుత్‌ను ఆదా చేసుకోవాలని ట్రాన్స్‌కో ఏఈ ఉమాకాంత్ కోరారు. స్థానిక సబ్‌స్టేషన్‌లో శుక్రవారం విద్యుత్ భద్రతపై అవగాహన పోస్టర్లు ఆవిష్కరించి మాట్లాడారు. విద్యుత్ ఆదా చేసేందుకు ఎల్ఈడీ బల్బులు వాడాలని, గదిలో ఎవరు లేనప్పుడు ఫ్యాన్లు, లైట్లు బంద్ చేయాలన్నారు.

ఆర్థిక సాయం అందజేత

సత్తుపల్లి: పట్టణంలోని జవహర్‌నగర్‌కు చెందిన కలపాల నాగేంద్ర తాపీ పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. అతను పని చేస్తుండగా భవనం కూలి మీదపడటంతో ఇటీవల మెదడులో రక్తం గడ్డగట్టి పక్షవాతం బారినపడ్డాడు. అయితే ఆర్‌కె ఫౌండేషన్ నిర్వాహకుడు రాధాకృష్ణ ద్వారా విషయం తెలుసుకున్న ఎన్టీఆర్‌నగర్ పాఠశాల ఉపాధ్యాయుడు కంభంపాటి వెంకటేష్ తనవంతు సాయంగా రూ.2వేలు అందించాడు. కార్యక్రమంలో గాదె ప్రభాకర్‌రెడ్డి ఉన్నారు.

మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ

సత్తుపల్లిరూరల్: మండలంలోని రామగోవిందాపురంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఉపాధిహామీ కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు జాజిరి శ్రీనివాస్, ననందరావు, లక్ష్మణ్‌రావు, మల్లీశ్వరి, నాగమణి, చెన్నారావు, రాఘవులు, ప్రమీల, కుమారి పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలు చెల్లించాలి

మధిర: పెండింగ్‌లో ఉన్న వేతనాలు చెల్లించాలంటూ ఉపాధిహామీ ఉద్యోగులు శుక్రవారం ఎంపీడీఓ ఎదుట నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఈ సదర్భంగా జిల్లా జాయింట్ యాక్షన్ కమిటీ ప్రధాన కార్యదర్శి ఆవుల సంతోష్ కుమార్ మాట్లాడుతూ.. మూడునెలలుగా ఉద్యోగులకు జీతాలు అందక ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వం వెంటనే వేతనాలు అందించాలన్నారు. కార్యక్రమంలో జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులు బొల్లెద్దు విజయ్ కుమార్, రేలచర్ల అనీల్ కుమార్, వేల్పుల ముత్తయ్య, గుజ్జర్లపూడి శాంతయ్య, సుగ్గల గిరీష్, అదరం సుజాత పాల్గొన్నారు.

ప్రధాని చిత్రపటానికి పాలాభిషేకం


పాలాభిషేకం చేస్తున్న బీజేపీ నాయకులు

తల్లాడ: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో కేంద్ర క్యాబినెట్ తీసుకున్న జనగణన, కులగనన నిర్ణయాన్ని క్యాబినెట్ ఆమోదం తెలిపిన సందర్భంగా తల్లాడ మండల బీజేపీ ఆధ్వర్యంలో శుక్రవారం మోదీ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధిగా హాజరైన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈవీ రమేష్ మాట్లాడుతూ కేంద్రం తీసుకున్న నిర్ణయాన్ని ప్రతి ఒక్కరికీ ఆమోద యోగ్యమైనదిగా ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు నాగులు, జిల్లా కౌన్సిల్ మెంబర్ కృష్ణారావు, నాయకులు బాలాజీ నాయక్, రమేష్, సాయిచంద్, నరేష్, రాము, వేణు, అశోక్ పాల్గొన్నారు.

ఆడపిల్ల పుట్టడం అదృష్టం

బోనకల్: ఆడపిల్ల పుట్టడం అదృష్టమని ఐసీడీఎస్ సీడీపీఓ బాలత్రిపుర సుందరి, తహసీల్దార్ పున్నం చందర్ తెలిపారు. శుక్రవారం మండలంలోని జానకీపురంలో నిర్వహించి 'మా ఇంటి మణిదీపం'లో భాగంగా ఆడపిల్లకు జన్మనిచ్చిన గోపాల్‌రావు - అనూష దంపతులను సన్మానించి స్వీట్‌బాక్స్ అందించడంతో పాటు, ప్రశంసాపత్రం అందించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు రమాదేవి, సుజాత, ఆర్ఐ మైథిలీ, హెల్త్ సూపర్‌వైజర్ శ్రీలక్ష్మి, ఎంఈఓ దామాల పుల్లయ్య, ఏఎన్ఎమ్ జయమ్మ, అంగన్‌వాడీ టీచర్లు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

చింతకాని: మండలంలోని కోమట్లగూడెం గ్రామంలో లబ్ధిదారుడికి శుక్రవారం కాంగ్రెస్ నాయకులు సీఎం సహాయ నిధి చెక్కును పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అనారోగ్యంతో బాధపడుతున్న బొగ్గుల కాశమ్మకు వైద్య ఖర్చుల నిమిత్తం డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క సిఫార్సుతో మంజూరైన రూ.42,500 చెక్కును అందించనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వెంకట్రామిరెడ్డి, రమేష్, బాబురెడ్డి, శ్రీనివాసరావు, సీపీఐ నాయకులు రామిరెడ్డి, నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కొను'గోల' కేంద్రాలు


గుబ్బగుర్తిలోని కొనుగోలు కేంద్రంలో ధాన్యపు రాసులు

- కేంద్రాలున్నా కొనుగోళ్లు నిల్
- దిగుమతికి ఆసక్తి చూపని మిల్లర్లు
- ఇబ్బందులు పడుతున్న రైతులు

కొణిజర్ల: కొణిజర్ల మండలం ధాన్యం కొనుగోలు కేంద్రాలు అనేకంటే కొను'గోల' కేంద్రాలనడమే సమంజసమని రైతులు అంటున్నారు. రైతులకు మేలు చేద్దామని ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తే పేరుకే కొనుగోలు కేంద్రాలుగా మిగిలిపోతున్నాయి తప్ప అక్కడ కొనుగోళ్లు జరగడం లేదు. అరకొరగా ఒకటి రెండు లారీల ధాన్యం కాంటాలు వేసి పంపిస్తే వాటిని మిల్లర్లు దించుకోకుండా రోజుల తరబడి వేచి ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీంతో బాధలు పడలేక రైతులు ప్రైవేట్ వ్యాపారులకు తెగనమ్ముకుంటున్నారు.

మండలంలోని ఏర్పాటు చేసిన కేంద్రాలు..

కొణిజర్ల మండలంలో కొణిజర్లతో పాటు పల్లిపాడు, గుబ్బగుర్తి, లాలాపురం, పెద్దమునగాల, పెద్దగోపతి, తుమ్మలపల్లి, చిన్నమునగాల, ముల్లుపల్లి, తీగలబంజర గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారు. తుమ్మలపల్లిలో డీసీఎంఎస్ ఆధ్వర్యంలో, చిన్నమునగాలలో సొసైటీ (డీసీసీబీ) ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయగా మిగిలిన గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో స్వయం సహాయక సంఘాల గ్రూపు సభ్యులు కొనుగోలు చేస్తున్నారు.

ఇబ్బంది పెడుతున్న మిల్లర్లు..

ఓ వైపు గన్నీ బ్యాగులు లేక, మరో వైపు కాంటాలు వేసిన ధాన్యాన్ని మిల్లర్లు దించుకోక పోవడంతో నానా ఇబ్బందులు పడుతున్నారు. తేమ శాతం, తాలు పేరుతో మిల్లర్లు క్వింటాకు 5 నుంచి 10 కేజీలు కటింగ్ పెడుతున్నారు. దీంతో ఓ 100 కింటాలు పండించిన రైతు దాదాపు 5 నుంచి 10 క్వింటాళ్ల ధాన్యం కటింగ్ పేరుతో కోల్పోతున్నాడు. దీని వల్ల రూ.10 వేల నుంచి రూ.20 వేల వరకు నష్టం వస్తున్నది. అధికారులు కోతలు లేకుండా ధాన్యం కొనుగోలు జరిగేలా చర్యలు తీసుకుంటామని చెప్పినా ఆచరణలో సాధ్యం కావడం లేదు. ఒకరిద్దరు మిల్లర్లు అయితే ఏకంగా కొనుగోలు కేంద్రాలతో సంబంధం లేకుండా క్వింటాకు రూ.2 వేలు ఇస్తా ఇష్టమైతే లారీ దించుకుంటా అని నేరుగా రైతులతో చెప్పుతున్నా.. దానికి అధికారులు మద్దతు పలకడం విశేషం. ఇప్పటికైనా అధికారులు స్పందించి కొనుగోళ్లు వేగవంతం చేయాలని రైతులు కోరుతున్నారు.

క్వింటాకు 5 కేజీలు కటింగ్ చేస్తున్నారు..



నేను 12 ఎకరాలలో వరి సాగు చేసా. ఇప్పటి వరకు 7 ఎకరాల లో ధాన్యం కాంటా వేసి పంపించారు. మరో 5 ఎకరాలలో ధాన్యం ఆరపోసి ఉంది. నెల రోజులుగా పడిగాపులు కాస్తున్నాం. క్వింటాకు 5 కేజీలు మిల్ల ర్లు కటింగ్ చేస్తున్నారు. కాంటా వేసిన ధాన్యం కూడా కదలడం లేదు. అధికారులు స్పందించి రైతుల ఇబ్బందుల తొలగించాలి.

– గంగవరపు రాంబాబు, రైతు, పుల్లయ్యబంజర్

పది రోజులుగా పడిగాపులు కాస్తున్నా..



ధాన్యం కొనుగోలు కేంద్రంలో సన్నరకం వడ్లు పోసి పది రోజులు అవుతుంది. కంటింగ్ అవుతున్నాయని మిల్లు వాళ్లు దించుకోవడం లేదని ఐకేపీ వాళ్లు కాంటాలు వేయించడం లేదు. బస్తాలు కూడా రాకపోవడంతో ఇక్కడే ఉండాల్సి వస్తుంది.

– తూము పిచ్చయ్య, రైతు, గుబ్బగుర్తి

మిల్లులకు తరలని ధాన్యం..


కాంటా వేసినా మిల్లులకు కదలని ధాన్యం

కల్లూరు: మండలంలోని పుల్లయ్యబంజర్ ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రంలో ధాన్యం కాంట వేసి పదిరోజులు దాటినా మిల్లులకు తరలిపోకుండా ఉండడంతో అకాల వర్షాలకు రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కేంద్రంలో 8వేల టిక్కీలు కాంటా వేసి ఉన్నాయి. శివాలయం వద్ద ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో కల్లూరు, పుల్లయ్యబంజర, కిష్టయ్యబంజర, తూర్పు లోకవరం, పడమర లోకవరం గ్రామాల రైతులు సుమారు లక్ష బస్తాల ధాన్యం ఆరపోసారు. నెల రోజుల నుంచి ఆర పోసిన ధాన్యాన్ని కాపాడుకుంటూ వస్తున్నారు. ఇప్పటి వరకు 58,888 టిక్కీల ధాన్యాన్ని కొనుగోలు చేశారు. 8 వేల టిక్కీల వరకు కాంటా వేశారు. మరో 60 వేల ధాన్యం రాసులుగా ఆర పోశారు. కల్లూరులోని 4 మిల్లులు, హనుమకొండలోని ఒక మిల్లుకు ధాన్యం ఎలాట్‌మెంట్ చేశారు. మిల్లర్లు రాక పోవడంతో లారీలు రాక కొనుగోలు చేసి కాంటా వేసిన ధాన్యం సైతం నిలిచిపోయిన పరిస్థితి నెలకొంది. అధికారులు స్పందించి కాంటా వేసిన ధాన్యాన్ని మిల్లులకు తరలించాలని రైతులు కోరుతున్నారు.

తరుగు లేకుండా దిగుమతి చేసుకోవాలి


మాట్లాడుతున్న తహసీల్దార్ అనంతరాజు

చింతకాని: కేంద్రాల ద్వారా కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎలాంటి తరుగు లేకుండా మిల్లర్లు దిగుమతి చేసుకోవాలని తహసీల్దార్ కూరపాటి అనంతరాజు తెలిపారు. శుక్రవారం తహసీల్‌లో చింతకాని, నాగులవంచ సొసైటీలు, ఐకేపీ, అధికారులు, మిల్లర్లతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలంలోని మత్కేపల్లి, నేరడ గ్రామాల్లో ఉన్నటువంటి మిల్లులకు కేంద్రాల్లోని కొనుగోలు చేసిన ధాన్యాన్ని దిగుమతి చేయాలన్నారు. ఈ సమావేశంలో చింతకాని, నాగులవంచ సొసైటీ సీఈఓలు మారగాని శ్రీనివాసరావు, యాలముడి శ్రీనివాసరావు, ఐకేపీ ఏపీఎం బొమ్మా శ్రీనివాసరావు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రఘు, సీసీ అనురాధ, కొదుమూరు కొనుగోలు కేంద్రం ఇన్‌చార్జ్ నాగమణి, మిల్లర్లు షేక్ రఫి, ఖాదర్‌బాబు పాల్గొన్నారు.

మిల్లర్ల కోసమేనా కొనుగోలు కేంద్రాలు ?

కొణిజర్ల: ధాన్యం కొనుగోలు కేంద్రాలు రైతుల కోసమా లేక మిల్లర్లకోసం ఏర్పాటు చేశారా అంటూ సీపీఎం వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం, జిల్లా కమిటీ సభ్యుడు తాళ్లపల్లి కృష్ణ అన్నారు. మండలంలోని లక్ష్మీపురంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం వారు సీపీఎం నాయకులతో కలిసి సందర్శించి మాట్లాడారు. గత 20రోజులుగా రైతులు పడుతున్న ఇబ్బందులను తెలుసుకొని.. స్థానిక తహసీల్దార్ రాముతో ఫోన్లో రైతుల సమస్యను వివరించగా.. తహసీల్దార్ ఉన్నతాధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు ప్రసాద్, హరిచంద్, సత్యనారాయణ, రవి, నంధ్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.

వైరారూరల్: మండలంలోని పలు గ్రామాల్లో అకాల వర్షాలకు తడిసిన ధాన్యం రాశులను సీపీఐ, ఏఐకేఎస్ రైతు సంఘాల నాయకులు పరిశీలించారు. ఈ సదర్భంగా సీపీఐ మండల కన్వీనర్ గోపాలరావు మాట్లాడుతూ.. కొనుగోలు కేంద్రాల్లో సౌకర్యాలు కల్పించడంతో పాటు షరతులు లేకుండా తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలన్నారు. కార్యక్రమంలో రాంబాబు, నారాయణ, షరీఫ్, రాఘవరావు, తిరుమలయ్య తదితరులున్నారు.


వైరారూరల్: తడిసిన ధాన్యాన్ని పరిశీలిస్తున్న సీపీఐ నాయకులు

రైతులందరి ధాన్యం కొనుగోలు చేస్తాం


వైరా ఏఎంసీలో ధాన్యం పరిశీలిస్తున్న ఏడీఏ కరుణశ్రీ

సాక్షి ఎఫెక్ట్..

వైరా: చివరిగింజ వరకు ధాన్యాన్నికొనుగోలు చేస్తామని వైరా ఏడీఏ తుమ్మలపల్లి కరుణశ్రీ తెలిపారు. అకాల వర్షానికి అల్లకల్లోలం అని 'సాక్షి' కథనానికి ఆమె స్పందించారు. గురువారం వైరా ఏఎంసీలో వర్షానికి తడిచిన ధాన్యపు రాసులను ఆమె పరిశీలించి మాట్లాడారు. ఇప్పటి వరకు వైరా ఏఎంసీకి 2,600 క్వింటాళ్ల ధాన్యం రాగా.. 1,640 క్వింటాళ్లు కొనుగోలు చేసి, నాలుగు లారీల ధాన్యాన్ని మిల్లులకు తరలించినట్లు తెలిపారు. ఇంకా 1,100 క్వింటాళ్ల ధాన్యం కేంద్రంలో మిగిలి ఉందన్నారు. ఆమె వెంట ఏఈఓ నివాస్ రాజేష్ ఉన్నారు.

పరామర్శ..

తల్లాడ: మండలంలో ఇటీవల మృతిచెందిన కుటుంబాలను ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురామిరెడ్డి శుక్రవారం పరామర్శించారు. అన్నారుగూడెంలో బయ్యవరపు దర్గయ్య, రామచంద్రాపురంలో పులి కనకదుర్గయ్య ఇటీవల మృతి చెందగా వారి చిత్రపటాలకు ఎంపీ పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గా ప్రసాద్, నాయకులు రమేష్, రాము, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్లకు అర్హులను ఎంపిక చేయాలి

చింతకాని: మండలంలోని తిరుమలాయపాలెంలో ఇందిరమ్మ ఇళ్లకు అర్హులను ఎంపిక చేయాలని గ్రామస్తులు కోరారు. ఈ మేరకు పంచాయతీ కార్యదర్శి ఉమారాణికి శుక్రవారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇచ్చిన వారికి ఇళ్లు ఇచ్చారని.. సక్రమంగా సర్వే చేసి ఇళ్లులేని నిరుపేదలకు ఇళ్లు మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు గోగుల నర్సింహారావు, బండి రామారావు, చాపలమడుగు వీరబాబు, ప్రభాకర్‌రావు, పిచ్చయ్య, చింతల రామకృష్ణ, శాంతికుమార్, మధు, దీపిక తదితరులు పాల్గొన్నారు.

హెడ్ క్వార్టర్‌కు అటాచ్

వైరారూరల్: మండలంలోని దాచాపురం, గన్నవరం గ్రామ సరిహద్దులో ఏర్పాటు చేసిన చెక్ పోస్టు వద్ద అక్రమ వసూళ్లను ప్రోత్సాహించిన హోంగార్డును శుక్రవారం ఖమ్మంలోని ఏఆర్ హెడ్ క్వార్టర్‌కు అటాచ్ చేశారు. చెక్‌పోస్టు వద్ద నలుగురు ప్రైవేట్ వ్యక్తులను పెట్టి హోంగార్డు అక్రమ వసూళ్లకు పాల్పడినాడనే ఆరోపణలతో విచారణ నిర్వహించిన పోలీస్ ఉన్నతాధికారులు హోంగార్డును హెడ్ క్వార్టర్‌కు అటాచ్ చేశారు.

శ్రమశక్తి అవార్డు గ్రహీతకు సత్కారం


రాములును సత్కరిస్తున్న నాయకులు

కొణిజర్ల: మేడే సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో హైదరాబాద్ రవీంద్ర భారతిలో నిర్వహించిన కార్యక్రమంలో కిణిజర్లకు చెందిన తలారి రాములు శ్రమశక్తి అవార్డు పొందాడు. గురువారం కొణిజర్లలో.. ఐఎన్‌టీయూసీ మిషన్ భగీరథ వర్కర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడైన ఆయనను, జిల్లా కాంగ్రెస్ నాయకుడు మాజీ సర్పంచ్ సూరంపల్లి రామారావు శాలువ, జ్ఞాపికతో ఘనంగా సత్కరించి హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ నెల్లూరి రమేష్, కొణతం ఉమాశంకర్, రేపాల వెంకన్న తదితరులున్నారు.

విద్యార్థులకు సత్కారం


సత్తుపల్లిటౌన్: విద్యార్థులను సత్కరిస్తున్న సీఐ టి.కిరణ్

సత్తుపల్లిటౌన్: పది పరీక్షా ఫలితాల్లో ప్రతిభచూపిన స్థానిక విశ్వశాంతి విద్యాలయం విద్యార్థులు హర్షియా(569), గీతాశ్రీ(558), అపర్ణ(556), యోచిత(550)లను శుక్రవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఎస్సై టి.కిరణ్ సత్కరించి, అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల నిర్వాహకులు పి.నాగేశ్వరరావు, సత్యనారాయణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సువర్ణాపురం విద్యార్థినికి..

ముదిగొండ: రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన పరీక్ష ఫలితాల్లో ముదిగొండ మండలంలోని సువర్ణాపురం గ్రామానికి చెందిన పసుపులేటి కిషోర్, కుమారి దంపతుల కుమార్తె ఉజ్వల సత్తా చాటింది. ఖమ్మంలో గీతాంజలి పాఠశాలలో పదో తరగతి చదివిన ఆమె పది పరీక్షల్లో 570మార్కులు సాధించింది. దీంతో విద్యార్థిని బీఆర్ఎస్ పార్టీ మండల బీసీ సెల్ అధ్యక్షుడు తోట ధర్మారావు శాలువాత సత్కరించి స్వీటు తినిపించి అభినందించారు.

ఎర్లీబర్డ్ గడువు పొడిగింపు

సత్తుపల్లిటౌన్: ఎర్లీబర్డ్ పథకాన్ని పొడిగిస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఈ నెల 7వ తేదీ వరకు ఆస్తిపన్నుపై 5 శాతం రాయితీతో చెల్లించేందుకు అవకాశం కల్పించింది. సత్తుపల్లి మున్సిపాలిటీలో 9,824 ఇళ్లకు రూ.5.65 కోట్ల ఆస్తిపన్ను డిమాండ్ ఉండగా ఎర్లీబర్డ్ పథకంలో ఇప్పటి వరకు 1,892 ఇళ్లకు సంబంధించి రూ.1.34 కోట్లు ఆస్తి పన్ను చెల్లించారు. మున్సిపాలిటీ ప్రజలు 5శాతం రాయితీని సద్వినియోగం చేసుకొని ఈ నెల 7వ తేదీలోగా ఆస్తిపన్ను చెల్లించాలని మున్సిపల్ కమిషనర్ కొండ్రు నర్సింహా కోరారు.

'హామీల అమలులో ప్రభుత్వం విఫలం'


మాట్లాడుతున్న ఎమ్మెల్సీ తాత మధు

బోనకల్: ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను అమలుచేయడంలో రాష్ట్రప్రభుత్వం విఫలమైందని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాత మధుసూదన్‌రావు విమర్శించారు. మండలంలోని రావినూతలలో పార్టీ మండల అధ్యక్షుడు చేబ్రోలు మల్లికార్జున్‌రావు నివాసంలో శుక్రవారం ఆయన మాట్లాడారు. ప్రభుత్వం ఏర్పడిన 16 నెలల్లోనే ప్రజల నుంచి వ్యతిరేకత వస్తోందన్నారు. ఇందుకు నిదర్శనమే వరంగల్ బహిరంగ సభ అని తెలిపారు. కల్లాల్లో వరి ధాన్యం తడుస్తున్నా ఎవరూ పట్టించుకోకపోగా, సన్న ధాన్యాన్ని బోనస్ ఇస్తున్నట్లు గొప్పలు చెప్పుకుంటున్నారని ఎద్దేవా చేశారు. అలాగే, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్, అర్హులకు రైతుబంధు, ఇందిరమ్మ ఇలుల మంజూరు కావడం లేదని తెలిపారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు బంధం శ్రీను, వేమూరి ప్రసాద్, బానోతు కొండ, పారా ప్రసాద్, కొమ్మినేని ఉపేంద్ర, సైదా, గద్దల వెంకటేశ్వర్లు, ఇటికాల శ్రీను, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలి


కబడ్డీ శిక్షణ శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎస్సై రఫీ

ఏన్కూరు: విద్యార్థులు క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలని ఎస్సై రఫీ కోరారు. మండల పరిధిలోని తిమ్మారావుపేటలో వేసవి కబడ్డీ శిక్షణ కేంద్రాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులకు వేసవి సెలవుల్లో క్రీడలు నేర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యాయమ ఉపాధ్యాయుడు గుగులోత్ శోభన్, మహమ్మద్ సలీం, మాజీ ఎంపీటీసీ గుగులోత్ లచ్చిరాం నాయక్, తెప్పల సత్యం, ఓం ఆదిత్య గాయత్రి స్కూల్ ప్రిన్సిపాల్ దాసరి రమేష్ పాల్గొన్నారు.

కొదుమూరులో..

చింతకాని: మండలంలోని కొదుమూరు ఉన్నత పాఠశాలలో వేసవి క్రీడా శిక్షణ కేంద్రాన్ని శుక్రవారం పాఠశాల హెచ్ఎం జగదీష్ కుమార్ ప్రారంభించి మాట్లాడారు. జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో హ్యాండ్‌బాల్ శిక్షణ పాఠశాలను ఎంపిక చేయటం జరిగిందని, నెలరోజులు శిక్షణ ఇవ్వటం జరుగుతుందని తెలిపారు. వేసవి క్రీడా శిక్షణ శిబిరాలుగా ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియం, కొదుమూరు ఉన్నత పాఠశాల, పాండురంగాపురం పాఠశాలలను ఎంపిక చేయడం జరిగిందన్నారు. ప్రతీ సంవత్సరం నిర్వహించే వేసవి క్రీడా శిక్షణ శిబిరాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోని క్రీడల్లో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ కృష్ణయ్య, పాఠశాల సిబ్బంది కృష్ణ, రమేష్, హరీష్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

● స్త్రీ టీస్టాల్ ప్రారంభం..


ముష్టికుంట్లలో ప్రారంభిస్తున్న తహసీల్దార్ చందర్

బోనకల్: మండలంలోని ముష్టికుంట్ల గ్రామంలో ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా గీతాంజలి గ్రామసమైక్య ఆధ్వర్యంలో స్త్రీ టీస్టాల్‌ను తహసీల్దార్ పున్నం చందర్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్వయం సహాయక సంఘంలో సభ్యురాలైన షేక్ పర్వీన్ స్త్రీ టీస్టాల్‌ను ఏర్పాటు చేసుకోని అభివృద్ధి చెందాలన్నారు. మహిళలు అన్ని రంగాల్లో ఆర్థికంగా ఎదగాలన్నారు. కార్యక్రమంలో ఎంఈఓ దామాల పుల్లయ్య, ఏపీఎం సురేందర్‌బాబు, సీసీలు శోభ, వెంకటేశ్వర్లు, పుల్లయ్య, శ్రీనివాసరావు, ఝాన్సీబాయి, గ్రామస్తులు పాల్గొన్నారు.

● చలివేంద్రం..


ప్రారంభిస్తున్న అధికారులు

మధిర: మధిర సేవా సమితి ఆధ్వర్యంలో రైల్వే స్టేషన్ ప్లాట్‌ఫామ్-1, జీఆర్‌పీ పోలీస్‌స్టేషన్ వద్ద ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని కమర్షియల్ ఇన్‌స్పెక్టర్ జాఫర్, స్టేషన్ మాస్టర్ సుధీర్‌బాబు, మధిర సేవా సమితి అధ్యక్షుడు పల్లపోతు ప్రసాదరావు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రైలు ప్రయాణం చేసే వారికి మంచినీటి సమస్యను నివారించేందుకు చలివేంద్రం ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో బుకింగ్ ఇన్‌చార్జ్ భుజంగం, కె.కృష్ణ, సూపర్‌వైజర్ జి.వెంకటేశ్వర్లు, జీఆర్పీ హెడ్ కానిస్టేబుల్ వేణుగోపాల్ రెడ్డి, కానిస్టేబుల్ మధు, క్లీనింగ్ స్టాఫ్, మధిర సేవా సమితి సభ్యులు అప్పారావు, రామకోటేశ్వరరావు, రామనాథం, సత్యనారాయణ, శ్రీనివాసరావు, మౌలాలి, సత్యనారాయణ, ప్రసాద్ పాల్గొన్నారు.

● లయన్స్‌క్లబ్ అధ్యక్షుడిగా రమేష్..


కల్లూరు లయన్స్‌క్లబ్ నూతన కమిటీ

కల్లూరు: కల్లూరు మండల లయన్స్‌క్లబ్ నూతన అధ్యక్షుడిగా ఇందోజు రమేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కల్లూరులోని ఆర్యవైశ్య కల్యాణ మండపంలో లయన్స్‌క్లబ్ రీజనల్ చైర్మన్ చలువాది నగేష్ కుమార్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. కార్యదర్శిగా కిన్నెర ఆనందరావు, కోశాధికారిగా దారా శ్రీనివాసరావు, ఉపాధ్యక్షుడిగా రాయల మురళీధర్ రావులను ఏకగ్రీవంగా ఎన్నుకోగా.. వారిని ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో నారాయణరావు, నాగేశ్వరరావు, అచ్యుతరావు, అప్పలనాయుడు, శ్రీనివాసరావు, రాంబాబు, మురళి, నరసింహారావు పాల్గొన్నారు.

● ఏన్కూరు ఎంపీడీఓగా వెంకటనారాయణ..


వెంకటనారాయణ

ఏన్కూరు: ఏన్కూరు ఎంపీడీఓగా జీవీఎస్ వెంకటనారాయణ నియమితులయ్యారు. శుక్రవారం ఆయన బాధ్యతలు చేపట్టారు. ఇప్పటి వరకు ఎంపీడీఓగా పనిచేసిన సకినాల రమేష్ ఈ నెల 30న పదవీ విరమణ చేశారు. జీవీఎస్ నారాయణ కల్లూరు డీఎల్‌పీఓగా, మండల పంచాయతీ అధికారిగా పని చేశారు.

● ప్రభుత్వ ఆస్పత్రికి స్థల పరిశీలన..


స్థలాన్ని పరిశీలిస్తున్న సుధాకర్‌రెడ్డి, నాయకులు

ఎర్రుపాలెం: మండల కేంద్రంలో 50పడకల ప్రభుత్వ ఆస్పత్రి నిర్మాణ స్థలాన్ని కాంగ్రెస్ మండలాధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి, మధిర ఏఎంసీ చైర్మన్ బండారు నరసింహారావు శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ ఆస్పత్రి నిర్మాణానికి త్వరలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క శంకుస్థాపన చేయనున్నారని తెలిపారు. రూ.22 కోట్లు వెచ్చించి నిర్మించబోయే ఆసుపత్రితో ఈప్రాంత ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు శీలం శ్రీనివాసరెడ్డి, యన్నం పిచ్చిరెడ్డి, గుడేటి బాబురావు, షేక్ ఇస్మాయిల్, కడియం శ్రీనివాసరావు, కంచర్ల వెంకటనర్సయ్య, అనుమోలు కృష్ణారావు, బుర్రా నారాయణ తదితరులు ఉన్నారు.

● పోస్టర్లు ఆవిష్కరణ..


పోస్టర్లు ఆవిష్కరిస్తున్న జేఏసీ నాయకులు

మధిర: ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని ఖమ్మం రీజియన్ జేఏసీ చైర్మన్ పిల్లి రమేష్ కోరారు. ఈ మేరకు మధిర డిపో ఆధ్వర్యంలో 7నుంచి నిర్వహించే సమ్మెను విజయవంతం చేయాలని శుక్రవారం సమ్మె పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలియం చేయాలని, ట్రేడ్ యూనియన్ లపై ఆంక్షలు ఎత్తివేయాలని, గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించడంతో పాటు ఇతర డిమాండ్లను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి తిమ్మినేని రామారావు, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కె.అరుణకుమారి, సహాయ కార్యదర్శి రామచంద్ర రావు, రీజియన్ నాయకులు లాజర్, మధిర డిపో అధ్యక్షులు వెంకటేశ్వర్లు, గోపాలరావు, కృష్ణారావు, జేఏసీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఆపరేషన్ కగార్ నిలిపివేయాలి


మాట్లాడుతున్న ఆదినారాయణ

సత్తుపల్లిరూరల్: కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కాగర్‌ను నిలిపివేసి మావోయిస్టులపై దాడులు ఆపాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు దండు ఆదినారాయణ, సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు మోరంపూడి పాండు డిమాండ్ చేశారు. శుక్రవారం సత్తుపల్లిలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద ఆందోళన నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు సత్యనారాయణరెడ్డి, సర్వేశ్వరరావు, లాల్ అహ్మద్, రంజాన్‌బీ, హమీద్, వెంకట్, భాస్కర్ పాల్గొన్నారు.

పోడు భూములకు పట్టాలివ్వాలి..

చెరుకుపల్లిలోని తుమ్మలనగర్‌కు చెందిన గిరిజనులు పోడుకొట్టి సాగు చేసుకుంటున్న భూములకు పట్టాలు ఇవ్వాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఆదినారాయణ కోరారు. కార్యక్రమంలో వీరభద్రం, కృష్ణయ్య, రాజు, రంజాన్‌బీ, హమీద్, అజయ్, తిరుతమ్మ పాల్గొన్నారు.